POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 5

వార్షిక చందా 300/-రూ॥

# బదర్

వార పత్రిక

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

02 ఫిబ్రవరి2017, 04 జమాది ఉల్ అవ్వల్ 1438 హి.ఖ, 02 తబ్లీఫ్1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారము అందించుగాక! *(ఆమీన్)*

**"గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, అవతరించ వలసిన వ్యక్తి సమయానుకూలంగానే అవతరించాడు. నేడు భవిష్యవాణులన్ని పూర్తి గావించబడినవి. ప్రవక్తలందరి గ్రంధాలు ఈ కాలమునే సూచిస్తున్నాయి."**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

"గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, అవతరించ వలసిన వ్యక్తి సమయానుకూలంగానే అవతరించాడు. నేడు భవిష్యవాణులన్ని పూర్తి గావించబడినవి. ప్రవక్తలందరి గ్రంధాలు ఈ కాలమునే సూచిస్తున్నాయి. క్రైస్తవుల ధర్మము ప్రకారం కూడ మసీహ్ మౌవూద్ ఈ కాలంలోనే తప్పకుండా అవతరించును అనే విశ్వాసమును కల్గియున్నారు. వారి గ్రంధాలలో ఆదామ్ నుండి ఆరు వేల సంవత్సరాలు గడిచిన పిదప మసీహ్ మౌవూద్ అవతరించును అని వ్రాయబడి యున్నది. కావున 6 వేల సంవత్సరాల చివరి గడియలు ఇవి. అంతేగాకా ఆ గ్రంధాలలో జుల్ సనైన్ అనే నక్షత్రము బహిర్గతమగునని కూడ గలదు. ఆ నక్షత్రము బహిర్గతమై చాలా కాలం అవుతున్నది. మరల ఆ గ్రంధాలలో అతని కాలములో ఒకే మాసములో అనగా రమజాన్ మాసంలో సూర్యునికి, చంద్రునికి గ్రహణం ఏర్పడునని కూడ వ్రాసియున్నది. ఈ భవిష్యవాణి పూర్తి అయ్యి కూడ చాలా కాలం అయినది. మరల ఆ గ్రంధాలలో వారి కాలంలో చాలా వేగముగా ప్లేగ్ వ్యాధి వ్యాపించును అని కూడ వ్రాసి యున్నది. ఆ భవిష్యవాణిని గూర్చి ఇంజీల్‌లో కూడ వ్రాసియున్నది. కావున మనము చూసినచో ప్లేగ్ వ్యాధి కూడ వెంటాడుతూనే యున్నది."

**(తజ్కిర తుష్షాహాదతయిన్: పుట 24)**

**122వ జల్సా సాలానా ఖాదియాన్ 2016 సంక్షిప్త నివేదిక**

**అహ్మదియ్యా జమాఅత్ కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో సాఫల్యమైన, శుభములు కల్గిన 122వ వార్షిక బహిరంగ సభ నిర్వాహణ.**

అహ్మదియ్య ముస్లిం టెలివిజనను ద్వారా జల్సాలో పాల్గొన్న వారందరిని ఉద్దేశిస్తూ జల్సా ముగింపు కార్యక్రమములో ఐదవ ఖలీఫా గారి విశ్వాస భరితమైన ప్రసంగం. 42 రెండు దేశాల నుండి జల్సాలో పాల్గొన్న అహ్మదీయుల మొత్తం సంఖ్య14,242 మంది.

ఖలీఫా గారి జల్సా ముగింపు కార్యక్రమము సంధర్భముగా లండన్‌లో పాల్గొన్న అహ్మదీయుల సంఖ్య 5,230.

తహజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాన్ బోధనలు, దైవ స్మరణంతో మారుమ్రోగిన పరిసర ప్రాంతాలు. సర్వ ధర్మ సమ్మేళన నిర్వాహణ. అతిథుల పరిచయ ప్రసంగాలు. జాతీయ్య, అంతర్జాతీయ్య భాషలలో సభ కార్యక్రమాల అనువాదములు. 26 వివాహో వేడుకల ప్రకటణ. జమాత్ అహ్మదియ్య ఇండోనేషియా నుండి ప్రత్యేక చార్టర్డ్ విమానంలో 183 మంది అహ్మదీయులు ఆగమనం.

(రెండవ భాగం)

**మొదటి రోజు, మొదటి వేదిక. (సోమవారం).**

ఉదయం బాగా మంచు ఉన్నప్పటికి అహ్మదియ్య ప్రేమికులు జల్సా ప్రారంభము కావడానికి ఒక గంట ముందు నుండే సెక్యూరిటికి చెందిన ఎన్నో ఘట్టాలను పూర్తి చేసుకుంటూ సహనంతో, ఓర్పుతో జల్సా ప్రాంగణంలో కూర్చోవడం మొదలు పెట్టారు. ఉదయం పది గంటల ఐదు నిమిషాలకు హుజూర్ అన్వర్ గారి ప్రతినిధిగా గౌ॥ మౌలాన జలాలొద్దిన్ నయ్యర్ గారు సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ అధ్యక్షులు అహ్మదియ్య పతాకమును ఎగరవేసి, దుఆ చేయించిరి. ఆ తరువాత వేధిక నుండి నినాదములు చేయగా, వాటికి ఎంతో ఉత్సాహంగా సభికులు



**నినాదాలకు ఉత్సాహంతో సమాధానములు ఇస్తున్న సభికులు**

సమాధానం ఇచ్చిరి.

గౌ॥ మౌలాన జలాలొద్దిన్ నయ్యర్ సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ గారు ప్రారంభోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిరి. పవిత్ర ఖుర్ఆన్ పఠణంతో జల్సా కార్యక్రమము ప్రారంభము కాగ, గౌ॥ తారీఖ్ అహ్మద్ లోన్ గారు అంభియా అధ్యాయం లోని 20వ సూక్తి నుండి 26 వ సూక్తి వరకు పఠించి, వాటి అనువాదమును కూడ చదువి వినిపించెను. ఆ తరువాత అధ్యక్షుల వారు తమ ప్రసంగమును కొనసాగించిరి.

వారు తమ ప్రసంగంలో జల్సాలో పాల్గొన్న సభికులందరికి శుభాకాంక్షాలు తెల్పుచూ, జల్సా యొక్క ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను గూర్చి తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల ఉపదేశముల ఆధారముగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ యొక్క ముఖ్యోద్దేశమును వివరించుచూ, మన బాధ్యతల వైపు మనకు శ్రద్ధను కల్పించిరి. అంతేగాకా వారు తమ ప్రసంగము చివరిలో హుజూర్ గారు మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ యొక్క వార్షిక సమావేశంలో పంపిన సందేశమును చదివి వినిపించిరి. ఆ సందేశములో హుజూర్ గారు ఖిలాఫత్‌తో పటిష్టమైన అనుబంధమును కల్గి యుండాలని

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

హితోపదేశం చేసిరి. జల్సా ప్రారంభోత్సవ సమావేశ ప్రసంగము తరువాత గౌ॥ అధ్యక్షుల వారు దుఆ చేయించిరి.

ఆ తరువాత మొదటి రోజు, మొదటి సమావేశ కార్యక్రమము ప్రారంభమైనది. తదుపరి గౌ॥ ఖాలిద్ వలీద్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పద్యము

అతడు చూస్తున్నాడు, అన్యారాధుల వైపు మనస్సు ఎందుకు ఉన్నది.
విగ్రహాలలో దేనిని పొందుచున్నావో అది అతనిలో లేదా?.

ను మధుర స్వరంతో చదివి వినిపించిరి.

ఈ పద్యము తరువాత గౌ॥ మౌలాన జహీర్ అహ్మద్ ఖాదిమ్, ఎడిషనల్ నాజిర్ దావతే ఇలల్లాహ్ దక్షణ భారతదేశం గారు దైవ నిదర్శనం ( దైవ ఏకత్వం మరియు ప్రపంచ ధర్మాలు) అనే శీర్షికపై ఉపన్యసించిరి. వారు తమ ఉపన్యాసములో ఆలే ఇమ్రాన్ అధ్యాయపు 65వ సూక్తి ని ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పిరి: దేవునిని గుర్తించుటకు అన్నింటికన్న ముందు అతని ఉనికిని, అతని విశిష్టతల వాస్తవికతను తప్పక తెలుసుకోవాలి. మరల వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశమును ఆధారం చేసుకొని ఈ విధముగా తెల్పిరి: స్వచ్ఛమైన ఏకేశ్వర వాదంను మూడు విధాలుగా గుర్తించవచ్చును. మొదటిది, అతని ఉనికి, రెండవది అతని విశిష్టతలు, మూడవది తమలో గల ప్రేమాభిమానాలు, స్వచ్ఛతలో మరెవ్వరికి చోటు కల్పించకుండా కేవలం అతని ధ్యాసలోనే నిమగ్నం కావడం. మరల వారు తమ ఉపన్యాసంలో హైందవ, క్రైస్తవ, సిక్కు, ఇస్లాం ధర్మాలలో గల ఏకేశ్వర ఆరాధనను గూర్చి వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, నాలుగవ, ఐదవ ఖలీఫాల ఉపదేశాలను కూడ చదివి వినిపిస్తూ, ప్రపంచములో శాంతిని స్థాపించడం కోసం దేవునిపై పూర్తి విశ్వాసంను, దైవ ఏకత్వంను తప్పకుండా కల్గియుండాలని సూచించిరి. వారు కిస్తియే నూహ్ గ్రంథము నుండి ఒక ఉపదేశమును చదివి వినిపించి తమ ఉపన్యాసంను ముగించిరి.

ఈ సమావేశమునకు చెందిన రెండవ ఉపన్యాసము గౌ॥ మౌలాన ముహమ్మద్ ఇనాం ఘోరి, నాజిర్ -ఏ- ఆలా, మరియు ఖాదియాన్ ప్రాంతీయ అధ్యక్షుల వారు " హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర, న్యాయము, ధర్మము ఆధారముగా" అనే శీర్షికపై చేసిరి. వీరు ముందుగా అల్ మాయిదా అధ్యాయములో గల 9వ సూక్తిని పఠించి, ఈ విధముగా ఉపన్యసించిరి: పవిత్ర ఖుర్ఆన్‌లో న్యాయము కోసం అదల్ మరియు ఖిస్త్ అనే రెండు పదాలను ఉపయోగించడం జరిగినది. ఇరువురు వ్యక్తుల మధ్య సమఖ్యతను కుదుర్చడంను అదల్ అంటారు. కాని ఖిస్త్ రెండవ వ్యక్తికి భిన్నముగా ఉంటుంది. మరల వీరు తమ ఉపన్యాసంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణకు పూర్వం అరబ్‌లో గల పరిస్థితులను, అన్యాయమును, అక్రమములను గూర్చి సంక్షిప్తముగా తెలుపుచూ, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృగాలతో సమానమైన మనస్థత్వం గలవారిని కూడ నిష్టా పరులుగా తీర్చి దిద్దినారని తెల్పిరి. అంతేగాకా వారు ఈ అంశంకు ఆధారముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశమును కూడ చదివి వినిపించిరి. వారు మరల తమ ఉపన్యాసంను కొనసాగిస్తూ, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వైవాహిక జీవితంలో ఏ విధముగా న్యాయాన్ని, ధర్మాన్ని పాటించేవారో వారి సతీమణులు, హజ్రత్ ఖదీజా (ర) మరియు హజ్రత్ సఫియా (ర) గారి సాక్షాల ఆధారముగా వివరించిరి. అదే విధముగా హుజూర్ గారు తమ సతీమణులతో ప్రేమానురాగాలతో వైవాహిక జీవనం కొసాగించిన విధానంపై కూడ కొన్ని ఉదాహరణలను వినిపించిరి. మరల వారు హుజూర్ (స) గారు న్యాయమును, ధర్మమును పాటించిన విధానాలపై కొన్ని విశ్వాస భరిత కథనాలను కూడ వారు తమ ఉపన్యాసంలో వినిపిస్తూ , న్యాయాన్ని, ధర్మాన్ని ప్రపంచములో స్థిర పర్చవలసిన బాధ్యత నేడు అహ్మదీయులమైన మనపై గలదని తెల్పుచూ ఉపన్యాసం చివరిలో గవర్నమెంట్ అంగ్రేజి మరియు జిహాద్ గ్రంథములో నుండి ఒక ఉపదేశమును చదివి తమ ఉపన్యాసంను ముగించిరి.

ఆ తరువాత జమాఅత్ అహ్మదియ్య గర్కిస్తాన్ నుండి జల్సాలో పాల్గొన్న ప్రతినిధులలో ఒకరు గౌ॥ ఉస్మాన్ తులాయి భేగ్ గారు తమ జమాఅత్ స్థితిగతులను గూర్చి సంక్షిప్తముగా పరిచయం చేస్తూ తమ అభిప్రాయమును కూడ వెల్లడించిరి. వారి జమాఅత్‌లో అమరులైన వారిని గూర్చి వివరిస్తూ, వారి జమాఅత్ అభివృద్ధి కోసం దుఆ చేయగలరని సభికులను వేడుకొనిరి. ఆ తరువాత మొదటి సమావేశము ముగిసినట్లు సమావేశ అధ్యక్షుల వారు ప్రకటించిరి.

**మొదటి రోజు రెండవ సమావేశం:**

మొదటి రోజు రెండవ సమావేశానికి గౌ॥ మౌలాన ముహమ్మద్ ఇనాం ఘోరి, నాజిర్ ఆలా, మరియు ఖాదియాన్ ప్రాంతీయ అధ్యక్షుల వారు అధ్యక్షత వహించిరి. గౌ॥ హాఫిజ్ నయీం పాషా గారు అస్సఫ్ అధ్యాయములోని సూక్తి నం॥ 7 నుండి 10 వరకు పఠించి, వాటి అనువాదమును చదివి వినిపించిరి. ఆ తరువాత సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి పద్యము

తుజే హం దోసనా జే బాహై ప్యారే
కే తూనే కామ్ సబ్ మేరే సంవారే

ను గౌ॥ తన్వీర్ అహ్మద్ నాసిర్ గారు మధుర స్వరంతో చదివి వినిపించిరి.

ఈ రెండవ సమావేశపు మొదటి ఉపన్యాసం గౌ॥ మౌలానా ముజఫ్ఫర్ నాసిర్, నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియా గారు " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనం, దైవ సహాయ సహకారాల పరంగా " అనే అంశంపై చేసిరి. వారు తమ ఉపన్యాసమును అల్ ముజాదిలా అధ్యాయము లోని **కతబల్లాహ్ ల అఘ్లి బన్న అనా వ రసూలి, ఇన్నల్లాహ ఖవియ్యున్ అజీజ్** అనే సూక్తితో ప్రారంభించిరి. మరల వారు తమ ఉపన్యాసమును కొనసాగిస్తూ ఇలా తెల్పిరి, మనము అనాథిగా కొనసాగుచున్న అల్లాహ్ తాలా యొక్క సృష్టి ధర్మమును దృష్టి యందుంచుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానాలను పరిశీలించినచో వారి (అ) సత్య నిదర్శనం సూర్యుని తేజస్సు వలే కనివిందు చేయును. అంతేగాకా వారి విజయాలను అధ్యాయణం చేసినచో వారు (అ) దైవ అవతారులు అని పేర్కొనడంలో ఎలాంటి సందిగ్ధత అవసరం లేదని నిర్భయముగా చెప్పకోవచ్చును. వారి (అ) నామము ఎవరికి తెలిసేది కాదు. కాని నేడు వారి (అ) నామము ప్రపంచ నలు మూలలకు వ్యాపించడం జరిగినది. పైగా వారి (అ) కి పేరు ప్రఖ్యాతలు కూడ లభించాయి. ఒక ప్రపంచ మంతయు వారి (అ) కి ప్రాణ శత్రువులుగా మారినను, అల్లాహ్ తాలా వారి (అ) ని శత్రువుల నుండి అనుక్షణం కాపాడుతూ వచ్చెను. వారి (అ) పై తప్పడు కేసులు పెట్టినను అల్లాహ్ తాలా వారి(అ)ని ఎంతో గౌరవముగా ఆ కేసుల నుండి బయటపడ వేసెను. ఈ విధముగా శత్రువులు అపజయము నొందిరి. ఇస్లాం ధర్మ మును వ్యాపింప జేయుటకు, ఇస్లాం ధర్మ ప్రచారము చేయుటకు అల్లాహ్ తాలా వారి(అ)కి ఒక స్వచ్ఛమైన జమాఅత్‌ను అందించెను.

ఈ రెండవ సమావేశపు రెండవ ఉపన్యాసం గౌ॥ మౌలానా మునీర్ అహ్మద్ ఖాదిమ్, ఎడిషనల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ జునూబీ హింద్ గారు " హజ్రత్ అబూ హురైరా (ర) మరియు హజ్రత్ షేక్ యాకూబ్ అలి ఇర్ఫాన్ (ర) గార్ల జీవిత చరిత్ర" అనే శీర్షికపై చేసిరి. హజ్రత్ అబూ హురైరా (ర) జీవిత చరిత్రను గూర్చి తెల్పుచూ వారు ఇలా ఉపన్యసించిరి. హజ్రత్ అబూ హురైరా (ర) ఎంతటి సుప్రసిద్ధులనగా, వారు తదుపరి కాలంలోనే ఇస్లాంను స్వీకరించి అనుచర వర్గములో చేరినను, వారు తమ పూర్వపు అనుచర వర్గీయుల కన్న ఎంతో ఉన్నతమైనా స్థానమునకు చేరుకొనిరి. వారి అసలు పేరు అబ్దు శంష్. ఇస్లాంను స్వీకరించిన పిదప హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అబ్దుర్రహ్మాన్ అని నామకరణం చేసిరి. వారు యమన్ దేశంలోని దోసి జాతి వర్గమునకు చెందినవారు. వారికి సుమారుగా మూడు, నాలుగు సంవత్సరములు మాత్రమే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సామిప్యపు భాగ్యం లభించినది. వారు (ర) ఎల్లప్పడు మస్జిద్‌లోనే ఉండేవారు. బయటకు వెళ్ళు టకు ఇష్టపడేవారు కాదు. ఒకవేళ వారు బయటకు వెళ్ళినచో హుజూర్ (స) ఏదేని విషయంను తెల్పినచో అది ఎక్కడ వినకుండా పోవునో అనే భయం వారిలో ఉండేది. అందువలనే వారు మూడు సంవత్సరముల కాలంలోనే, చాలా కాలం నుండి హుజూర్ (స) సన్నిధిలో ఉండే అనుచర వర్గంకన్న అధికముగా హదీసులను జమా చేసిరి.

మరల వారు తమ ఉపన్యాసమును కొన సాగించుచూ, హజ్రత్ షేక్ యాకూబ్ అలి ఇర్ఫాన్ (ర) గారి జీవిత చరిత్రను గూర్చి ఈ విధముగా తెల్పిరి. హజ్రత్ షేక్ యాకూబ్ అలి ఇర్ఫాన్ (ర) గారు 1872లో జలందర్ జిల్లాలో జన్మించిరి. వారు (ర) 1957 సంవత్సరములో నేటి తెలంగాణ రాష్ట్రములోని సికింద్రాబాద్ పట్టణంలో పరమపదించిరి. వారు 1889 సంవత్సరములో బైఅత్ చేయు భాగ్యమును కూడ పొందిరి. వారు (ర) 19 సంవత్సరాలు వారి ప్రియతమ ఆధ్యాత్మిక నాయకుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పావనమైన సన్నిధిలో జీవితంను గడిపిరి. వారి(అ) ని అనుసరించుటలో, వారి (అ) నుండి అనంత విజ్ఞానంను సేకరించుటలో , విజ్ఞాన పరమైన సేవలందించు భాగ్యమును పొందుటలో వీరి (ర)కి వీరినే సాటిగా చెప్పకో వచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన పిదప కూడ 48 సంవత్సరాల పాటు అహ్మదియ్య ఖిలాఫత్ ఆధ్వర్యంలో సేవలందించు భాగ్యమును కూడ వీరు (ర) పొందిరి. 1897లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చారిత్రాత్మకమైన పత్రిక అల్ హఖంను ఖాదియాన్ నుండి ప్రారంభించినప్పడు వీరి (ర)కి శీర్షికలతో పాటు, పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల విశ్లేషణను, వివిధ అంశాలపై వ్యాసాలు వ్రాసే అవకాశం కూడ లభించినది. అంతేగాకా వీరు (ర) జాతీయ పత్రికలలో కూడ వ్యాస రచన పోటీలను నిర్వహించేవారు.

ఈ రెండవ సమావేశంలో మూడవ మరియు చివరి ఉపన్యాసము గౌ॥ మౌలాన జైనొద్దిన్ హామీద్, నాజీం దారుల్ ఖజా, గారు " నిజామే వసియ్యత్, దాని ప్రాముఖ్యత" అనే అంశంపై చేసిరి. వారు ఇలా ఉపన్యసించిరి. ఇస్లాం కోల్పయిన వైభవమును, ఖ్యాతిని మరల పునరుద్ధరింప జేసి, ఇస్లాం ఖ్యాతిని ప్రపంచ నలు మూలలో చాటుటకు అల్లాహ్ తాలా నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్‌ను ఖాదియాన్ వంటి పవిత్రమైన నేలపైన అవతరింపజేసెను. ఈ ఘనత గల కార్యము పూర్తి చేయడం కోసం అల్లాహ్ తాలా అనేక భూమ్యాకాశపు నిదర్శనాలను వారి (అ) సత్య నిదర్శనం, సహాయ సహకారాల కోసం బహిర్గత మొనర్చెను. వాటిలోని ఒక గొప్ప నిదర్శనముగా నిలిచిన వ్యవస్థ వారు ఏర్పాటు చేసిన వసియ్యత్ అనే ఆకాశ వ్యవస్థ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశాను సారం 1905వ సం॥లో వసియ్యత్ అనే ఆకాశ వ్యవస్థను స్థాపించిరి. వసియ్యత్ వ్యవస్థ ఖిలాఫత్ ఆధ్వర్యములో కొనసాగును. ఈ వ్యవస్థ ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక వ్యవస్థలను సంస్కరించడవే గాకుండా, వాటి ఎదుగుదలకు కూడ కారణమగును. అంతేగాకుండా ఆర్థిక, సామాజిక వ్యవస్థలోని సమస్యలకు చక్కటి మార్గదర్శనం కూడ. వారు తమ ఉపన్యాసంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల ఉపదేశాలను కూడ చదివి వినిపించిరి.

వారి ఉపన్యాసం తదుపరి ఈ క్రింది అతిథులు వారి వారి అభిప్రాయాలను వ్యక్త పర్చిరి.

(1) గౌ॥ డాక్టర్ ముహమ్మద్ ఇస్మాయిల్, నాయిబ్ నేషనల్ సదర్ నేపాల్ గారు : వీరు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. నేపాల్‌లో పూర్వం చక్రవర్తి పాలన ఉండేది. అందువలన ప్రచారానికి అనుమతి ఉండేది కాదు. కాని నేడు ప్రజాసామ్య పాలన కొనసాగుచున్నది. కావున అల్లాహ్ తాలా కృపవలన నేపాల్‌లో ప్రచార కార్యక్రమము వేగం

(పేజి నం 8లో చదువుము)

# జుమా ప్రసంగము

జనవరి 1వ తేది నుండి ప్రారభమయ్యే నూతన సంవత్సరము కోసం ప్రాపంచీకులు ఏ, ఏ పనులు చేయరు?. పాశ్చాత్య దేశాలలో, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మరియు సాధారణ దేశాలలో కూడ డిసెంబర్ 31 మరియు జనవరి 1 వ తేది మధ్యగల రాత్రి వేళ ఎన్నో ఆట, పాటలు, అల్లరి వేషాలు వేస్తుంటారు. అర్ధ రాత్రి వరకు ప్రత్యేకముగా మేల్కోవడం జరుగుతుంది. కేవలం అర్ధ రాత్రి వరకే గాకుండా రాత్రి మొత్తం కేవలం ఆట, పాటల కోసం, మద్యపానం సేవించడం కోసం, చిందులు వేయడం కోసం మేల్కొని ఉంటారు. ఈ విధముగా వారు చిందులు వేస్తూ, ఆట, పాటలతోనే సంవత్సరపు ముగింపు, మరియు నూతన సంవత్సరంకు ఆహ్వానం పలుకుతుంటారు. అధిక ప్రాపంచీకుల ఆధ్యాత్మిక కన్ను గ్రుడ్డిదైనది. అందుకే వారి చూపు ఒక విశ్వాసుని చూపు చేరు చోటు వరకు చేరుకోలేక పోవుచున్నది. ఒక విశ్వాసి వీటి నుండి తమను తాము కాపాడుకోవడం, ఆయా కృత్యాలను ద్వేశించడమే గాకా, మన జీవితంలోకి ఒక సంవత్సరము వచ్చినది, పోయినది, కాని ఆ సంవత్సరము మనకు ఏమి ఇచ్చిపోయినది, మన నుండి ఏమి తీసుకొని వెళ్లినది అని మనము ఆలోచించుకోవలెను. ఈ సంవత్సరములో మనము ఏమి పొందాము, ఏమి వదులుకున్నాము. ఒక విశ్వాసి ఆధ్యాత్మిక పరంగా కూడ చూసకోవలెను మనము దేనిని పొందినాము, మనము దేనిని పోగొట్టుకున్నాము. అతని ప్రాపంచిక, ధార్మిక, ఆధ్యాత్మిక స్థితి గతులలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయని తనను తాను అధ్యాయణం చేసుకోవాలి.

అహ్మదీయులమైన మనము ఎంతో అదృష్టవంతుము. అల్లాహ్ తాలా మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యమును కల్పించెను. వారు (అ) మన ముందు అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త (స) గారి బోధన సారాంశమును ప్రవేశపెట్టెను. ఆ బోధనలనే ప్రామాణికముగా తీసుకొంటూ మీరు మీ జీవిత ఆశయమును పొందినారా? లేదా? లేక పొందుటకు ప్రయత్నించి నారా?. లేదా? అని మనము పున: పరిశీలించుకోవాలి, ఈ ప్రామాణికమును ముందు పెట్టుకున్నచో మీరు ఒక విశ్వాసి కాగాలరు. ఈ నిబంధనల ప్రకారం అధ్యాయణం చేసుకున్నచో తమ విశ్వాసంను పరిశీలించు కోవచ్చును. వారు (అ) ప్రతి అహ్మదీయునితో బైఅత్ నిబంధనలు తీసుకొనిరి. ఆ బైఅత్ వాగ్దానములో గల నిబంధనలను మన ముందు ప్రవేశపెట్టుచూ ఒక ప్రణాళికను రూపొందించిరి.

మనము మన స్థితిగతులను ఎల్లప్పడు అధ్యాయనం చేసుకోవలెను మరియు అందుకు ప్రాయశ్చిత్తముగా నేటి రాత్రి మరియు రేపటి రాత్రి వేళలో పట్టుదలతో ఒక ప్రతిజ్ఞ చేసుకొవలెను. ప్రత్యేకించి నూతన సంవత్సర సందర్భముగా, ఓ అల్లాహ్! మా గడిచిన లోపాలను, పాపములను క్షమించుము, రాబోవు నూతన సంవత్సరములో మేము కోల్పోవు వారుగా కాకుండా ఉండు భాగ్యము కల్పించుమని, అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు తమ సర్వస్వంను ధారదత్తం చేయుటకు ఎల్లప్పడు సిద్ధముగా నుండే విశ్వాసులలో మమ్ము కూడ చేర్చుమని దుఆ చేయవలెను.

మానవజాతి పట్ల సానుభూతియే వారి ప్రథమ లక్ష్యం కావలెను. కేవలం విశ్వాసులు విశ్వసుల పట్ల మాత్రమే సానుభూతి చూపించరాదు. అల్లాహ్ తాలాతో భయపడుము. తమ నాలుకను, తమ చేతులను, తమ హృదయాన్ని అన్ని రకాల అపవిత్రతల నుండి, రెచ్చగొట్టు విధానాల నుండి, లోపకారి తనం నుండి దూరం ఉండవలెను. 5 పర్యాయముల నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పవలెను. దౌర్జన్యము, దోపిడి, మోసము, లంచగొండి తనం, హక్కులను హరించుట, అనవసరముగా ఇతరుల పక్షమున మాట్లాడడం మొ॥ వాటి నుండి దూరముండవలెను. దుర్మార్గుల సమూహంలో కూర్చొనరాదు.

మీ సమావేశాలలో ఎలాంటి అపవిత్రమైన సంభాషణలు గాని, పరిహాసము, హేళన వంటి పనులు గాని చోటు చేసుకోకూడదు. సహృదయులై, సత్యస్వభావికులై, పావనమైన ఆలోచనలతో భూమండలంపై ప్రయాణం కొనసాగించుము. ప్రతి చెడుతో పోటి పడకూడదని గ్రహించుము. కావున కొన్ని సమయాలలో క్షమించు, మన్నించు స్వభావంను కూడ అలవర్చుకొనుము. అన్ని చోట్ల పోరాడవలసిన అవసరం లేదు. క్షమించే అలవాటు నేర్చుకో, సహనంను పాటించుము. మృదు స్వభావంతో ఆలోచించుము. తప్పడు విధానాలతో ఎవరిని కూడ నిందించకూడదు. మనో వాంచలను అణగత్రొక్కుకొనుము. ఒకవేళ ఎవరితోనైన ధార్మిక విషయాలను చర్చించునప్పడు, వాదోపవాదాలు జరుగుచున్నప్పడు సున్నితత్వంను అనుసరించుము. గౌరవ ప్రదమైన మార్గమును అనుసరించుము. ధార్మిక విషయాలపై సంభాషించ దలచినచో, సంభాషించుము కాని సున్నితత్వంను అనుసరించుము, ఎదుటి వారి గౌరవమును దృష్టియందు ఉంచుకొనుము. ఒకవేళ ఎవరైన మూర్ఖముగా ప్రవర్తించినచో సలాంలు తెల్పుచూ అక్కడి నుండి వెళ్ళుము.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 30 డిసెంబర్ 2016 ( 30 ఫతహ్ 1395 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తాలా కృపవలన రెండు రోజుల తరువాత నూతన సంవత్సరము ప్రారంభము కాబోవుచున్నది. ముసల్మానులైన మనము చంద్రమానము ప్రకారం, సూర్య మానము ప్రకారం నూతన సంవత్సరమును ప్రారంభిస్తాము. కేవలం మన ముసల్మానులే గాకుండా చైనీయులు, హిందువులు, వివిధ ధర్మముకు చెందిన వారు, ఇతర జాతుల వారు కూడ ప్రాచీన కాలం నుండి ఈ చంద్ర మానపు ప్రకారము నూతన సంవత్సరమును ప్రారంభించేవారు. అంతేగాకుండా ఇస్లాం కన్న పూర్వము అరబ్ దేశంలో దినములను లెక్కించుట కోసం చంద్రమానపు క్యాలెండర్‌నే ఉపయోగించే ఆనవాయితి ఉండేది. మొత్తానికి నేడు ప్రపంచములో గ్రేగోరాయిన్ క్యాలెండర్‌నే అందరు అనుసరిస్తున్నారు. దానిని అర్థం చేసుకుంటున్నారు. అందువలనే అన్ని దేశాలలో, అన్ని జాతుల వారు ఈ క్యాలెండర్‌నే తమ దినములను లెక్కించుటకు, తమ నెలలను లెక్కించుకొనుటకు ఎంచుకున్నారు. అందువలనే ఆ క్యాలెండర్ ప్రకారం అన్ని దేశాలలో, అన్ని ప్రాంతాలలో జనవరి 1వ తేది నుండి నూతన సంవత్సరము ప్రారంభమవుతుంది. డిసెంబర్ 31కి సంవత్సరము ముగుస్తుంది. మొత్తానికి ప్రపంచములో సంవత్సరములు, 12 నెలలు అవి చంద్రమానము ప్రకారమే గాని, సూర్యమానము ప్రకారమే గాని వస్తుంటాయి, పోతుంటాయి. కాని ఈ ప్రపంచీకులు దినములను, మాసములను, సంవత్సరములను కేవలం ఆట, పాటలతోను, ప్రాపంచిక ఆనందము లభించు కార్యకలాపాలలోనే వెచ్చిస్తూ ఉంటారు. వారు ముస్లిములైనను, ముస్లిమేతరులైనను.

జనవరి 1వ తేది నుండి ప్రారభమయ్యే నూతన సంవత్సరము కోసం ప్రాపంచీకులు ఏ, ఏ పనులు చేయరు?. పాశ్చాత్య దేశాలలో, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మరియు సాధారణ దేశాలలో కూడ డిసెంబర్ 31 మరియు జనవరి 1 వ తేది మధ్యగల రాత్రి వేళ ఎన్నో ఆట, పాటలు, అల్లరి వేషాలు వేస్తుంటారు. అర్ధ రాత్రి వరకు ప్రత్యేకముగా మేల్కోవడం జరుగుతుంది. కేవలం అర్ధ రాత్రి వరకే గాకుండా రాత్రి మొత్తం కేవలం

ఆట, పాటల కోసం, మద్యపానం సేవించడం కోసం, చిందులు వేయడం కోసం మేల్కొని ఉంటారు. ఈ విధముగా వారు చిందులు వేస్తూ, ఆట, పాటలతోనే సంవత్సరపు ముగింపు, మరియు నూతన సంవత్సరంకు ఆహ్వానం పలుకుతుంటారు. అధిక ప్రాపంచీకుల ఆధ్యాత్మిక కన్ను గ్రుడ్డిదైనది. అందుకే వారి చూపు ఒక విశ్వాసుని చూపు చేరు చోటు వరకు చేరుకోలేక పోవుచున్నది. ఒక విశ్వాసి వీటి నుండి తమను తాము కాపాడుకోవడం, ఆయా కృత్యాలను ద్వేశించడమే గాకా, మన జీవితంలోకి ఒక సంవత్సరము వచ్చినది, పోయినది, కాని ఆ సంవత్సరము మనకు ఏమి ఇచ్చిపోయినది, మన నుండి ఏమి తీసుకొని వెళ్లినది అని మనము ఆలోచించుకోవలెను. ఈ సంవత్సరములో మనము ఏమి పొందాము, ఏమి వదులుకున్నాము. ఒక విశ్వాసి ఆధ్యాత్మిక పరంగా కూడ చూసకోవలెను మనము దేనిని పొందినాము, మనము దేనిని పోగొట్టుకున్నాము. అతని ప్రాపంచిక, ధార్మిక, ఆధ్యాత్మిక స్థితి గతులలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయని తనను తాను అధ్యాయణం చేసుకోవాలి. ఆ అధ్యాయణం కోసం మనము ఎలాంటి ప్రామాణికమును ఎంచుకోవాలో ఒక్కసారి చూద్దాం.

అహ్మదీయులమైన మనము ఎంతో అదృష్టవంతుము. అల్లాహ్ తాలా మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యమును కల్పించెను. వారు (అ) మన ముందు అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త (స) గారి బోధన సారాంశమును ప్రవేశపెట్టెను. ఆ బోధనలనే ప్రామాణికముగా తీసుకొంటూ మీరు మీ జీవిత ఆశయమును పొందినారా? లేదా? లేక పొందుటకు ప్రయత్నించి నారా?. లేదా? అని మనము పున: పరిశీలించుకోవాలి, ఈ ప్రామాణికమును ముందు పెట్టుకున్నచో మీరు ఒక విశ్వాసి కాగాలరు. ఈ నిబంధనల ప్రకారం ఆధ్యాయణం చేసుకున్నచో తమ విశ్వాసంను పరిశీలించు కోవచ్చును. వారు (అ) ప్రతి అహ్మదీయునితో బైఅత్ నిబంధనలు తీసుకొనిరి. ఆ బైఅత్ వాగ్దానములో గల నిబంధనలను మన ముందు ప్రవేశపెట్టుచూ ఒక ప్రణాళికను రూపొందించిరి. ఆ ప్రణాళికపై నడుచుకుంటూ, ఆ నడవడికను ప్రతి రోజు, ప్రతి వారం, ప్రతి మాసం, ప్రతి సంవత్సరము పరిశీలించుకోవాలని ప్రతి ఒక్క అహ్మదీయునికి తెలియజేసిరి.

కావున మనము సంవత్సరపు ముగింపు మరియు నూతన సంవత్సర ఆహ్వానము పలుకు రాత్రిని అధ్యాయణం చేస్తూ, దుఆలను చేస్తూ గడిపినచో మనము మన జీవితమును చక్కదిద్దుకున్న వారగుదుము. కాని ఒకవేళ మనము కూడ ఈ ప్రాపంచీకుల వలె కేవలం బాహ్యముగానే నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెల్పుకున్నచో మనము పొందినది ఏమి లేదు గాని, పోగొట్టుకున్నది చాలా గలదు. లేకా చాలా తక్కువగా పొందిన వారగుదుము. ఒకవేళ మనలో బలహీనతలు ఉన్నచో, మన పరిశీలన మనకు సంతృప్తిని కల్గించు విధముగా లేకున్నచో మనము ఓ అల్లాహ్! మా జీవితంలో వచ్చే ఈ నూతన సంవత్సరము గత సంవత్సరము వలే బలహీనతలు ప్రదర్శించే సంవత్సరము కాకుండ చూడుము అని దుఆ చేసుకోవాలి. అంతేగాకుండా మన ప్రతి అడుగు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు అనుగుణముగా ఉండుట కోసం ప్రయత్నించాలి. మన ప్రతి రోజు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడల్లో నడుచుకొనుటకు అనుగుణముగా ఉండాలి. మన ప్రతి పగలు, ప్రతి రాత్రి కూడ మనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మనము చేసిన బైఅత్ వాగ్దానము వైపు తీసుకవెళ్ళునట్టిదై కావలెను. ఆ వాగ్దానము మనలను ఈ విధముగా ప్రశ్నిస్తున్నది. మనము విగ్రహారాధన చేయమని చేసిన ప్రతిజ్ఞను పూర్తి చేసామా?, కేవలం విగ్ర హారాధాన, సూర్య చంద్రులను పూజించుటయే విగ్రహారాధన అనబడదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు మనము ఆచరించే ఆచరణలో కల్పితము, ఇతరులను మభ్యపెట్టడము ఉన్నచో అది కూడ అన్యారాధన క్రిందికే వచ్చును. అంతర్గత కోరికలను తీర్చుకొనుటలో మునిగి పోవడం కూడ విగ్రాహారాధనయే అనబడును.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, హదీసు సంఖ్య 24036)

మన నమాజ్‌లు, మన ఉపవాసాలు, మన జకాతులు, మన ధన త్యాగములు, మన మానవ సేవ, మన జమాఅత్ కార్యకలాపాలు కోసం సమయంను కేటాయించడం కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు గాకుండా ఇతరులను సంతోష పెట్టునట్లు ఉన్నచో లేదా ప్రాపంచీకులకు చూపించుటకై ఉన్నచో అది కూడ అన్యారాధనయే అనబడును. మన మానసిక కోరికలు అల్లాహ్ తాలా ఆదేశాలకు భిన్నముగా ఉన్నచో అది కూడ అన్యారాధనయే అనబడును. ఈ అంశంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఈ విధముగా తెలుపెను.

"భక్తి అనగా మనస్సులో వేల విగ్రహాలను పెట్టుకొని, కేవలం నోటితో లాఇలాహ ఇల్లల్లాహ్ అనడం కాదు. అంతేగాకుండా ఏ వ్యక్తి అయితే తన పనికి, ఆలోచనకు, తన ఎత్తుగడలకు, ఇతరులను అయోమయంలో పడవేసే తన ఊహ్యలకు అల్లాహ్ తాలాకు ఇచ్చునట్టి ప్రాధాన్యతను ఇచ్చునో, లేదా అల్లాహ్ తాలా పై ఆధారపడినట్లుగా మరోక వ్యక్తిపై ఆధారపడినచో, లేదా దేవునికిచ్చు నట్టి గౌరవమును తన వ్యక్తిత్వమునకు ఇచ్చుకున్నచో ఈ స్థితులన్ని కూడ దేవుని దృష్టిలో అన్యారాధనతో సమానము."

(సిరాజొద్దిన్ ఇసాయికె చార్ సవాలోంకె జవాబ్, రూహాని ఖజాయిన్ 12, పుట 349)

కావున ఈ ప్రామాణికమును దృష్టి యందుంచుకొని మనలను మనము పరిశీలించుకోవాలి. ఆ తరువాత ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా?, సంవత్సరమంతయు మనము అబద్దమును పలుక కుండా సత్యమునే పలికామా?, అనగా సత్యమును పలికినచో మనకు నష్టము వాటిల్లునని తెలిసినా కూడ మనము సత్యమును వీడకుండా ఉన్నామా?.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇందుకు నిర్ధారించిన ప్రామాణికము ఏమనగా, "మానవుడు సత్యమార్గమును అవలంభించుటలో అవరోధముగా నిలుచు తన మనోవాంచల నుండి దూరం కానంత వరకు అతడు సత్య మార్గమును అవలంభించలేడు. అంతేగాకా వారు తమ ప్రాణ, ఆర్ధిక, గౌరవ మర్యాదలకు నష్టము వాటిల్లుచున్నప్పుడు పలుకే సత్యమే అసలైన సత్యమనబడును."

(ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ 10, పుట 310)

మరల ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, మన హృదయంలో చెడు ఆలోచనలను ఉద్భవించే విధమైన వేడుకల నుండి మనము దూరముగా ఉన్నామా?, లేమా?. అనగా నేటి కాలంలో టీ.వి, ఇంటర్నెట్ వంటి సాధనాలు, వీటిలో ప్రసారమయ్యే ఎన్నో కార్యక్రమాలు మదిలో చెడు ఆలోచనలను కల్గుటకు కారణం అవుతున్నాయి. వీటి నుండి మనము దూరముగా ఉన్నామా?,లేమా?. ఒకవేళ మనము ఈ మాధ్యమాల ద్వారా అశ్లీల సినిమాలు, కథనాలను చూసినచో మనము మన బైఅత్ వాగ్దానము నుండి దూరమైన వారమగుదుము. మనస్థితి ఆలోచింప దగిన స్థితి అయి ఉండును. ఎందుకనగా ఈ కథనాలే మానవున్ని వ్యభిచారం వైపు మళ్లించును.

మరల ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, మనము ఓర చూపుల నుండి మనలను మనము రక్షించుకున్నామా?, లేదా ? రక్షించుటకు ప్రయత్నిస్తున్నామా?. ఎందుకనగా ఓర చూపుల నుండి కేవలం స్త్రీలనే కాకుండా పురుషులను కూడ దూరముండాలని ఆదేశించడం జరిగినది. ఎందుకనగా ఇలా ఓరచూపులతో చూడడం వలన తప్పటడుగులకు ఆస్కారం ఉండును. అందుకోసమే తమ చూపులను క్రిందికి మళ్లిస్తూ ఓర చూపుల నుండి తమను తాము రక్షించుకొనుము.

మరల ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, మనము ఈ సంవత్సరములో అన్ని రకాల దుర్మార్గముల నుండి, కుట్రలు, కుతంత్రాల నుండి దూరం ఉన్నామా? లేమా? అని పరిశీలించుకోవాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిట్లు తెల్పిరి: ఒక విశ్వాసిని దూషించడం కూడ దుర్మార్గం అనబడును.

పరస్పరం తగువులాడు కొంటున్న సమయంలో కఠిన పదాలు, దూషణ పూరితమైన పదాలు వాడుతుంటారు. కావున అలా ఒక విశ్వాసి మరో విశ్వాసిని దూషించుకోవడం కూడ దుర్మార్గం క్రిందికే వచ్చును. కేవలం ఒక విశ్వాసితో గాకా సాధారణ ప్రజలను దూషించడం కూడ దుర్మార్గమే అవుతుంది.

అదే విధముగా హుజూర్ (స) ఇట్లుతెల్పిరి. వ్యాపారస్థులు మోసకారులవుతారు. ఒక అనుచరుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ హుజూర్ (స) మరల ఇట్లు తెల్పిరి: వ్యాపారము చేయడం అనుమతించ దగినదే. కాని వడ్డీ వ్యాపారము చేసే ప్రజలు అసత్యమాడుచు, అసత్య ప్రమాణాలు చేస్తూ, ధరలను పెంచుతుంటారు, అదే విధముగా చిన్న చిన్న విషయాలపై సహనం పాటించకుండా, మంచి విషయాలపై కృతజ్ఞతలు తెలుపని వారు కూడ దుర్మార్గులే.

కావున ఇంతటి అర్థం గల దుర్మార్గము నుండి తమను తాము కాపాడుకోవాలి.

మరల ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, మనము అన్ని రకాల దౌర్జన్యాల నుండి మనలను మనము కాపాడుకుంటున్నామా?. అనగా ఇతరులపై దౌర్జన్యం చేయడంను వీడినామా? లేదా?. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లు తెల్పిరి: ఒక పిడికిలికి సమానమైన ఇతరుల నేలను ఆక్రమించుకోవడం, మరొకరి కంకరి కుప్ప నుండి ఒక పిడికిలి కంకరను వారికి తెలియకుండా తీసుకోవడం కూడ దౌర్జన్యమే

అవుతుంది. ఈ ప్రామాణికమును దృష్టి యందుంచు కొని మనలను మనము పరిశీలించు కోవాలి.

మరల ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, మనము అన్ని రకాల లోపకారి తనాల నుండి దూరముగా ఉన్నామా?, లేదా?. ఈ అంశంలో హుజూర్ (స) ఇలా ఉపదేశించిరి: నీతో లోపకారి తనంను ప్రదర్శించిన వ్యక్తితో కూడ నీవు లోపకారి తనంను ప్రదర్శించ కూడదు. మనము అన్ని రకాల విపత్తును సృష్టించు మార్గాలను మనము వీడినామా? లేదా?. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: అల్లరి ముఖాలే విపత్తును సృష్టించును. ఈ విపత్తును కూడ వారు చాడీలు చెప్పచూ సృష్టించెదరు. ఇక్కడి విషయాలు అక్కడ. అక్కడి విషయాలు ఇక్కడ తెలుపుచూ విపత్తును సృష్టించెదరు. పరస్పరం ప్రేమంచుకునే వారి మధ్య వైరాగ్యమును సృష్టించేవారు కూడ అల్లరి మూకలే. విధేయతను ప్రదర్శించేవారు, వ్యవస్థను అనుసరించే వారు, ధార్మిక ఆదేశములను పాటించువారిని ఏదేని తప్పడు మార్గములో నడిపించుటకు ప్రయత్నించువారు, ఏదేని పాపములోకి నెట్టివేయువారు కూడ అల్లరి మూకలే.

ఇవి విపత్తు సృష్టించు మార్గాలు, విపత్తు నుండి తనను తాను రక్షించుకొనుటకు సూచించబడిన ప్రామాణికము ఇది.

వీటి తరువాత ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, మనము అన్ని రకాల దిక్కార మార్గాల నుండి దూరం ఉంటున్నామా?లేదా?. అదే విధముగా మన మనోవాంచలకు మనము బానిసలము అవుతున్నామా? లేదా?. నేటి కాలంలో నాలువైపుల నిస్సిగ్గు వాతవరణం నెలకొంటున్నది. ఈ మనో వాంచల నుండి తమను తాము రక్షించుకొనుట కూడ ఒక రకమైన జిహాద్ అని చెప్పకోవచ్చును.

మనము క్రమం తప్పకుండా 5 పర్యాయములు నమాజ్‌లు సల్పుచున్నామా? లేదా?. సంవత్సరమంతయు క్రమం తప్పకుండా సల్పినామా?. ఈ అంశంపై అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎన్నో చోట్ల హితోపదేశము చేస్తూ, ఆదేశిస్తూ నమాజ్ ప్రాముఖ్యతను తెలుపడం జరిగినది. అంతే గాకా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్‌ను గూర్చి ఈ విధముగా తెల్పిరి: నమాజ్‌ను వీడడం వలన మానవుడు అన్యారాధనకు, దైవ నిరాకరణకు సమీపంనకు చేర్చును.

అదే విధముగా మనము తహజ్జుద్ నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పుచున్నామా? లేదా?. వాస్తవానికి క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్‌ను సల్పమని, అందుకు తగిన అలవాటును అలవర్చుకొమ్మని హుజూర్ (స) ఉపదేశించిరి. ఇది సత్యవంతుల విధానము. దైవానుగ్రహమును పొందుటకు సులభమైన మార్గము. ఈ అలవాటు మానవుడిని పాపముల నుండి కాపాడును. మానవునిలోని చెడులను అంతమొందించును. శారీరక రోగాల నుండి కూడ కాపాడును.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, మనము క్రమం తప్పకుండా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై దురూద్ షరీఫ్‌ను పంపుచున్నామా?, లేదా?. అల్లాహ్ తాలా ప్రత్యేక ఆదేశాలలో ఒక ఆదేశం ఇది. అంతేగాకా తమ దుఆలను స్వీకరింప జేసుకొనడం కోసం దురూద్ పంపడం తప్పని సరి. హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: ఒకవేళ దురూద్ షరీఫ్‌ను చదువకుండా దుఆలు చేసినచో ఆ దుఆలు భూమ్యాకాశాల మధ్యలోనే ఉండును. ఒకవేళ నీవు కేవలం దుఆలు చేసుకుంటూనే ఉంటూ, దురూద్ పఠించనిచో ఆ దుఆలన్నియు నేలపైనే ఉండును. ఆకాశం వరకు చేరుకోవు. ఎందుకనగా అవి అల్లాహ్ తాలా తెల్పిన విధానముగా లేవు. ఆకాశం వరకు చేరుకొనుటకు కావలసిన విధానం ఏమిటనగా దుఆలతో పాటు దురూద్ షరీఫ్‌ను పఠించాలి.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, మనము క్రమం తప్ప కుండా దేవుని సన్నిధిలో క్షమాపణలను వేడుకొనుచున్నామా? లేదా?. హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: క్రమం తప్పకుండా క్షమాపణలను వేడుకొను వ్యక్తికి అల్లాహ్ తాలా అన్ని కష్టాల నుండి బయటపడు మార్గమును చూపును. అంతేగాకా అని ఇబ్బందులు తొలిగిపోవు దారులను సుగుమం చేయును. అతని ఊహకందని మార్గముల నుండి అతనికి సిరి సంపదలను అందించును.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, అల్లాహ్ తాలా నామమును స్మరించుటకు మనము శ్రద్ధను చూపుచున్నామా? లేదా?. అల్లాహ్ తాలా నామముతో ప్రారంభించని ప్రతి పని అసంపూర్తిగానే మిగులును, అశుభముగానే యుండును, ప్రభావ రహితముగా యుండును.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, మనము మన బందుమిత్రులను బాధించడంను వీడినామా? లేదా?, అది మన హస్తాలతో గాని, మన మాటలతో గాని ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చూసుకున్నామా? లేదా?. మనము ఇతరులను క్షేమించు ధోరణితో నడుచు కుంటున్నామా?. వినయ విధేయతలను మనము మన ఉన్నత ప్రామాణికముగా భావించు కొనుచున్నామా?. లేదా?. సంతోషంలో, బాధలో, దు:ఖములో, సుఖములో మనము మన దైవంతో అనుబంధమును కల్గి యుంటున్నామా? లేదా?. నా దుఆలను ఎందుకు స్వీకరించలేదు, నన్ను ఇన్ని ఇబ్బందులకు ఎందుకు గురి చేస్తున్నాడని ఎప్పడైనా ఏవిధముగానైనా దేవునిపై కోపం వచ్చినదా? లేదా?. ఒకవేళ ఇలా దేవునిపై కోపం వచ్చినచో మనము స్వచ్ఛమైన విశ్వాసులము కాదని అర్థం.

మరల ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, అన్ని రకాల సాంప్రధాయ విరుద్ధ పనులను, దురాచారాలను వీడుటకు మనము ప్రయత్నము చేసినామా?లేదా?. హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: ఈ దురాచారములు, సాంప్రధాయ విరుద్ధ కార్యక్రమాలే మిమ్ము మార్గ భ్రష్టులను చేస్తున్నవి. కావున వాటి నుండి దూరముండుటకు ప్రయత్నించుము.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలను, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశములను మనము తూచ తప్పక పాటిస్తున్నామా?, లేదా?.

గర్వం, పొగరును మనం పూర్తిగా వీడినామా? లేదా?. చివరికి వాటిని వీడుటకైనా ప్రయత్నించినామా? లేదా?. ఎందుకనగా అన్యారాధన తరువాత అత్యంత ధారుణమైన ఆపద గర్వం, పొగరు. గర్వితుడు ఎన్నడు స్వర్గంలో ప్రవేశించడని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. గర్వం అనగా మానవుడు సత్యాన్ని ధిక్కరించడం, ఇతరులను చిన్న చూపు చూడడం, ఇతరులను హేళన చేయడం, ఇతరుల పట్ల చులకనగా ప్రవర్తించడం.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, మనము మన సులక్షణాలలో ఉన్నత ప్రామాణిక స్థాయికి చేరుకొనుటకు ప్రయత్నించామా?. మనము మృదు స్వభావంను, దీన స్వభావంను అలవర్చుకొనుటకు ప్రయత్నించామా? లేదా?. దీనుల స్థాయి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దృష్టిలో ఎంత అమితముగా ఉండేదనగా, వారు (స)

**విశ్వాసమును అంగీకరించుచు సత్కార్యమును పొందుటకు దుఆ**

رَبَّنَآ اٰمَنَّا فَاكۡتُبۡنَا مَعَ الشّٰهِدِيۡنَ ﴿۸۴﴾ وَمَا لَنَا لَا نُؤۡمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا مِنَ الۡحَقِّ ۙ وَنَطۡمَعُ اَنۡ يُّدۡخِلَنَا رَبُّنَا مَعَ الۡقَوۡمِ الصّٰلِحِيۡنَ ﴿۸۵﴾

"ఓ మా పోషకుడా! మేము విశ్వసించితిమి, కనుక మమ్ము సాక్ష్యమిచ్చువారిలో వ్రాసుకొనుము. మేము అల్లాహ్‌ను మా వద్దకు వచ్చిన సత్యమును విశ్వసించక యుండుటకు మాకేమయ్యెను. మా పోషకుడు మమ్ములను సన్మార్గముల వర్గములో చేర్చునని మేము ఆశింతుము. (అల్ మాయిద్‌హ్: 84,85)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్





ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
**మస్రూర్ హోటల్**
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

ఓ అల్లాహ్! నన్ను పేదవాని గానే జీవింప జేయుము, నాకు పేదవాని స్థితిలో మరణంను ప్రసాదించుము, పేదవాని గానే నీ వద్దకు తీసుకెళ్ళుమని దుఆ చేసేవారు.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, ధార్మిక కార్యకలాపాలలో వృద్ధి చెందాలనే కోరిక, ధార్మిక గౌరవం, విలువ ప్రతి రోజు మనలో పెరుగుచున్నాయా? లేదా?. ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యము నిచ్చెదమని మనము ప్రతి కార్యక్రమములో చేసే మన ప్రతిజ్ఞ కేవలం మాటలకే పరిమితమై యున్నదా?.

మరల ఉద్భవించు మరొక ప్రశ్న ఏమిటనగా, మన ధనము కన్న ఎక్కువగా, మన గౌరవము కన్న ఎక్కువగా, మన సంతానం కన్న ఎక్కువగా మనము ఇస్లాం యొుక్క అభిమానంలో వృద్ధి చెందుచున్నామా? లేదా?. ఇస్లాంనే సర్వంగా భావిస్తున్నామా? లేదా?. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: అల్లాహ్ తాలా నాకు ఇస్లాం ధర్మమును ఇఛ్చి పంపెను. ఇస్లాం అనగా తమ పూర్తి ఉనికిని అల్లాహ్ తాలాకే అంకితం చేయడం. అన్యారాధనల నుండి పూర్తిగా దూరము కావడం.. నమాజ్‌ను సల్పడం.. జకాత్‌ను చెల్లించడం.

మరల ఉద్భవించు మరో ప్రశ్న ఏమిటనగా, మనము అల్లాహ్ ప్రాణ కోటి సేవలో ముందుండుటకు ప్రయత్నిస్తున్నామా? లేదా?. మన పూర్తి శక్తి సామర్థ్యములను అల్లాహ్ సృష్టిలో గల ప్రాణ కోటి ప్రయోజనం కోసం ఖర్చు చేయుచున్నామా? లేదా?. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: ప్రాణులన్ని అల్లాహ్ సృష్టించినవే. కావున అతని ప్రాణుల పట్ల ఉత్తమముగా ప్రవర్తిస్తూ, వారి అవసరాలను దృష్టి యందుంచుకొను వ్యక్తియే అల్లాహ్‌కు అత్యంత ప్రియుడు.

మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల విధేయతను ప్రదర్శించు ప్రామాణికము ఎల్లప్పుడు మనలో స్థిరముగా ఉంటున్నదా? లేదా?. మనము ఎల్లప్పుడు ఉన్నత ప్రామాణికములకు అనుగుణముగా వారి(అ) పట్ల విధేయతను ప్రదర్శిస్తున్నామా? లేదా?. అందులో వృద్ధి చెందుచున్నామా? లేదా?. ఈ విషయంలో మనము మన సంతానానికి కూడ మార్గదర్శనం చేస్తున్నామా? లేదా?. ఇందు కోసం మనము క్రమం తప్పకుండా దుఆలు చేస్తున్నామా? లేదా?. మరల ఉద్భవించు ప్రశ్న ఏమిటనగా, ప్రపంచ బందాలన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో మనకు ఏర్పడిన సోదర భావం ముందు విలువలేని స్థాయికి, చేరుకున్నాయా? లేదా?. అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల మనకు గల వినయ విధేయతలలో మనము వృద్ధి చెందుటకు ప్రయత్నిస్తూ దుఆ చేయుచున్నామా? లేదా?. ఈ సంవత్సరములో మనము మన సంతానానికి ఖిలాఫతే అహ్మదియ్య పట్ల విధేయతను కల్గియుండాలి అని హితోపదేశం చేశామా? లేదా?. అంతే గాకా వారిలో ఈ అంశంపై శ్రద్ధ కల్గుటకు మనము దుఆ చేసామా? లేదా?. వర్తమాన ఖలీఫా కోసం, జమాఅత్ కోసం క్రమం తప్పకుండా దుఆ చేస్తున్నామా?లేదా?.

ఒకవేళ అన్ని ప్రశ్నలకు అనుకూలమైన సమాధానములు అధికముగా లభించినచో కొన్ని లోపాలు ఉన్నప్పటికి మనము ఈ సంవత్సరము చాలా లభాలను పొందినాము. ఒకవేళ ప్రతి కూల సమాధానంలు అధికముగా లభించినచో మన స్థితి ఆలోచించదగినది. కావున మనము మన స్థితిగతులను ఎల్లవ్వడు అధ్యాయనం చేసుకోవలెను మరియు అందుకు ప్రాయశ్చిత్తముగా నేటి రాత్రి మరియు రేపటి రాత్రి వేళలో పట్టుదలతో ఒక ప్రతిజ్ఞ చేసుకొవలెను. ప్రత్యేకించి నూతన సంవత్సర సందర్భముగా, ఓ అల్లాహ్! మా గడిచిన లోపాలను, పాపములను క్షమించుము, రాబోవు నూతన సంవత్సరములో మేము కోల్పోవు వారుగా కాకుండా ఉండు భాగ్యము కల్పించుమని, అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు తమ సర్వస్వంను ధారదత్తం చేయుటకు ఎల్లప్పడు సిద్ధముగా నుండే విశ్వాసులలో మమ్ము కూడ చేర్చుమని దుఆ చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్ సభ్యులనుద్దేశించి ఒక ప్రకటణ రూపంలో ప్రచురించిన ఒక ఉపదేశమును నేను ఈ సందర్భముగా మీ ముందు ప్రవేశ పెట్టెదను.

"ఇచట ఏకమైనా మరియు తమ తమ ప్రాంతాలలో జీవనంను కొనసాగిస్తున్న నా జమాఅత్‌కు చెందిన సభ్యులారా!. నా ఈ ఉపదేశమును శ్రద్ధగా ఆలకించుము. నా జమాఅత్‌లో చేరి నాతో అనుబంధమును ఏర్పర్చుకొనుచు, నా శిష్యులికులుగా గుర్తింపు పొందడంలో గల అంతర్యమేమనగా, వారు సత్ప్రవర్తనలో, సత్కార్యములలో, నిష్టాపరతలో ఉన్నత స్థాయికి చేరుకోవలెను. ఎలాంటి ఉపద్రవం, చిల్లర చేష్టలు, దుష్ప్రవర్తనలు వారి చెంతకు చేరకూడదు. వారు క్రమం తప్పకుండా 5 పర్యాయములు నమాజ్‌లు సల్పువారు కావలెను. వారు అబద్ధము ఆడకూడదు. వారు ఎవరిని కూడ తమ మాటలతో బాధకు గురి చేయకూడదు. వారు ఎలాంటి తప్పడు పనులు చేయకూడదు. దౌర్జన్యము, విపత్తును సృష్టించు, అల్లకల్లోల స్థితులను ఏర్పర్చు ఎలాంటి ఆలోచనలు కూడ వారి హృదయంలో జనించరాదు. మొత్తానికి అన్ని రకాల పాపపు కార్యముల నుండి, నేరాల నుండి, అవిధేయత నుండి, దుర్భాషల నుండి, నిష్ప్రయోజక కార్యములు నుండి దూరం ఉండవలెను. అంతేగాకా అల్లాహ్ తాలా యొుక్క పవిత్ర హృదయంగా, నష్టము కల్గించనిదిగా, సహజసిద్ధ స్వభావంగల వారిగా ఉండవలెను. ఎలాంటి విషతత్వం వారిలో ఉండకూడదు. "

మరల ఇట్లు తెల్పిరి: " మానవజాతి పట్ల సానుభూతియే వారి ప్రథమ లక్ష్యం కావలెను. కేవలం విశ్వాసులు విశ్వసుల పట్ల మాత్రమే సానుభూతి చూపించరాదు. అల్లాహ్ తాలాతో భయపడుము. తమ నాలుకను, తమ చేతులను, తమ హృదయాన్ని అన్ని రకాల అపవిత్రతల నుండి, రెచ్చగొట్టు విధానాల నుండి, లోపకారి తనం నుండి దూరం ఉండవలెను. 5 పర్యాయముల నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పవలెను. దౌర్జన్యము, దోపిడి, మోసము, లంచగొండి తనం, హక్కులను హరించుట, అనవసరముగా ఇతరుల పక్షమున మాట్లాడడం మొ॥ వాటి నుండి దూరముండవలెను. దుర్మార్గుల సమూహంలో కూర్చొనరాదు. తమతో అనుబంధము కల్గిన వ్యక్తి దేవుని ఆదేశాలను ఉల్లంఘిస్తున్నాడని, లేదా

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases, Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ

(అల్‌హాఖ్ఖహ్:45-47) అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము.

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హ॥జ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027
HYDERABAD, TELANGANA.

అతని భక్తుల హక్కులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, లేదా దౌర్జన్య స్వభావం కలవాడని, చిల్లర లక్షణాలు అతనిలో ఉన్నాయని, అతడు తప్పుడు మార్గాలను అనుసరిస్తున్నాడని, లేదా మీరు బైఅత్ చేసి అనుబంధమును పెంచుకున్న వ్యక్తిని గూర్చి అసభ్యముగా, అనుచితముగా, మితిమీరి, అబద్ధములు అంట్టగట్టుచూ, అపనిందలకు గురి చేయుచున్నాడని, మోసకారి తనంతో దేవుని భక్తులను మోసం చేస్తున్నట్లుగా తెలిసినచో, ఆ చెడు స్వభావికుడిని వెంటనే మీ మధ్యలో నుండి దూరం చేయడం అని వార్యమని తెలుపుచున్నాను. భయంకరమైన ఇలాంటి వ్యక్తితో దూరముగా ఉండవలెను. అనగా హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ను వ్యతిరేకించు వ్యక్తుల సన్నిధిలో కూర్చోవడం, వారితో స్నేహన్ని పెంచుకోవడం, వారితో బంధాన్ని కల్గి ఉండడమను వదిలి వేయాలి. ఎందుకనగా వారు భయంకరమైన వ్యక్తిత్వం గలవారు. వారు ఏ ధర్మానికి చెందిన వారైనను, ఏ జాతికి చెందిన వారైనను. దాని అర్థం మనము ప్రచారమే చేయకూడదని కాదు. భావం ఏమిటనగా, ఇతరులకు ప్రచారం చేయాలి. కాని దాంభిక స్వభావం గలవారు, తప్పుడు విషయాలను సృష్టించువారు, హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ను దూషించడమే తమ వృత్తిగా ఎంచుకున్నవారు లేదా జమాఅత్‌కు వ్యతిరేకముగా మాట్లాడు మొ॥ వారి నుండి దూరం ఉండవలెను. సత్య స్వభావం గలవారు మంచి విషయాలను ఆలకిస్తారు. ”

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: “అల్లరి మూకలకు, దుర్మార్గులకు, చెడు అలవాట్లు గల వారికి, ఉపద్రవములను సృష్టించువారికి మీ సమావేశాలలో స్థానం ఉండకూడదు. వారు మీ గృహాలలోకి ప్రవేశించకూడదు. వారు ఏదో ఒక సమయంలో మీరు మార్గ భ్రష్టులగుటకు కారకులగుదురు. వారికి దగ్గరలో ఉన్నచో వారు మీకే నష్టమును కల్గించుదురు. ఈ షరతులను, నిబంధనలను నేను మొదటి రోజు నుండే మీకు వివరిస్తూ వచ్చుచున్నాను. ఈ నిబంధనలన్నింటిని పాటించడం నా జమాఅత్ సభ్యులకు అనివార్యమగును. అంతేగాకా మీ సమావేశాలలో ఎలాంటి అపవిత్రమైన సంభాషణలు గాని, పరిహాసము, హేళన వంటి పనులు గాని చోటు చేసుకోకూడదు. సహృదయులై, సత్యస్వభావికులై, పావనమైన ఆలోచనలతో భూమండలంపై ప్రయాణం కొనసాగించుము. ప్రతి చెడుతో పోటి పడకూడదని గ్రహించుము. కావున కొన్ని సమయాలలో క్షమించు, మన్నించు స్వభావంను కూడ అలవర్చుకొనుము. అన్ని చోట్ల పోరాడవలసిన అవసరం లేదు. క్షమించే అలవాటు నేర్చుకో, సహనంను పాటించుము. మృదు స్వభావంతో ఆలోచించుము. తప్పుడు విధానాలతో ఎవరిని కూడ నిందించకూడదు. మనో వాంఛలను అణగత్రొక్కుకొనుము. ఒకవేళ ఎవరితోనైన ధార్మిక విషయాలను చర్చించునప్పుడు, వాదోపవాదాలు జరుగుచున్నప్పుడు సున్నితత్వంను అనుసరించుము. గౌరవ ప్రదమైన మార్గమును అనుసరించుము. ధార్మిక విషయాలపై సంభాషించ దలచినచో, సంభాషించుము కాని సున్నితత్వంను అనుసరించుము, ఎదుటి వారి గౌరవమును దృష్టియందు ఉంచుకొనుము. ఒకవేళ ఎవరైన మూర్ఖముగా ప్రవర్తించినచో సలాంలు తెల్పుచూ అక్కడి నుండి వెళ్ళుము. ఒకవేళ మీరు ఇబ్బందులకు గురి అయినచో, దూషించబడుచున్నచో, మీ గూర్చి దుష్పదాలు పలుకుచున్నచో చెడును చెడుతోనే నివారించాలని ప్రయత్నించకుము. ఒకవేళ అలాగే నడుచుకున్నచో మీరు కూడ దుష్టుల వలే మారిపోవుదురు. అల్లాహ్ తాలా ప్రపంచ మంతటికి మార్గదర్శకులుగా, ఆదర్శవంతులుగా మిమ్ము నిలుపదలుచుకున్నాడు. కావున చెడు స్వభావం గలవారిని, ఉపద్రవములు సృష్టించు వారిని, రెచ్చగొట్టు విధముగా సంభాషించు వారిని, అల్లరులను సృష్టించు స్వభావం గలవారి లాంటి వ్యక్తులను మీరు మీ మధ్య నుండి త్వరగా వెలివేయుము. సాధారణ జీవనం, సత్కార్యము, సున్నితత్వం, మృదు స్వభావం, ఉత్తమ నడవడిక, స్వచ్ఛమైన మనస్థత్వం లేని వారు అందరు త్వరలోనే మన జమాఅత్ నుండి వేరు చేయబడుదురు. ఎందుకనగా అలాంటి వ్యక్తులు మన మధ్యలో ఉండటంను అల్లాహ్ తాలా ఇష్టపడడం లేదు. అలాంటి వారు తప్పక దుర్మార్గులుగానే మరణించెదరు. ఎందుకనగా వారు సన్మార్గమును ఎంచుకోలేదు. అందుకే మీరు అప్రమత్తము కమ్ము. నిజమైన మృదుస్వభావం గలవారిగా, సత్కార్య స్వభావం గల వారిగా, సహృదయులుగా మారుము. అంతేగాకా మీరు 5 పర్యాయముల నమాజ్‌లతో, మీ ఉత్తమ సుగుణాలతో గుర్తించబడాలి. చెడు విత్తనం గలవారు ఈ ఉపదేశమును పట్టించుకోరు. అందుకే మీ హృదయాలు మోసకారితనము నుండి దూరముండవలెను. మీ చేతులు దౌర్జన్యమునకు పాల్పడకూడదు. మీ కన్నులు చెడును చూడకూడదు. మీలో కేవలం సత్యత, మానవులను గూర్చిన సానుభూతి తప్ప మరేమి ఉండకూడదు. ఖాదియాన్‌లో ఉండే నా మిత్రులతో నేను ఆశించచునది ఏమనగా, వారు తమ శక్తి సామర్థ్యములన్నింటిలో అత్యున్నత స్థాయికి చేరుకోవలెను. అనుమానించ దగిన వ్యక్తులు, లేదా వారి నడవడికను గూర్చి ఇతరులకు అభ్యంతరములు వ్యక్తమయ్యే విధముగా నడుచుకునే వారు, వారు స్వభావంలోనే పీడన స్వభావం గలవారు, లేదా మరే విధమైన అపవిత్రత గలవారు ఈ పావనమైన జమాఅత్‌లో ఉండకూడదని నేను కోరుకుంటున్నాను. కావున మన బాధ్యత ఏమిటనగా ఒకవేళ ఎవరైన మరొకరి గూర్చి ఏదేని ఆరోపణ విన్నచో అతడు దేవుని ఆదేశాలను చిన్నచూపు చూస్తున్నాడని అర్థం. తెలిసి తెలిసి చిన్న చూపు చూసు వారు, లేదా హేళన చేయువారు, పరిహసించు సమావేశాలలో కూర్చొనువారు, అసభ్యకర సమావేశాలలో కూర్చొనువారు, వ్యతిరేకుల సమావేశాలలో కూర్చొనువారు, మరే విధమైన ఇతర చెడులకు బానిసలుగా మారిన వారు అతి త్వరలోనే ఈ జమాఅత్ నుండి వేరు చేయబడుదురు.”

మరల వారు ఇట్లు తెల్పిరి: “వాస్తవమేమనగా, ఒక వ్యవసాయ భూమిని కష్టపడి సాగు చేసినప్పుడు, పంటతో పాటు కలుపు మొక్కలు కూడ మొలకెత్తును, అవి కోతకు మరియు కాల్చివేయడం కోసమే పనికి వస్తాయి. అదే విధముగా సృష్టి ధర్మము కూడ కొనసాగుతుంది. ఆ ధర్మము నుండి మన జమాఅత్ వేరుకాదు. స్వచ్ఛతతో మన జమాఅత్‌లో చేరినవారి హృదయాలు అల్లాహ్ తాలా ఆస్థానంలో ఎల్లప్పుడు ఉండును. అంతేగాకా వారు స్వభావికముగా చెడుని అసహించుకుంటూ, మంచికి దగ్గరవుతుంటారని నాకు తెలుసు. వారు తమ జీవన విధానాల ద్వారా ఇతరులకు ఆదర్శవంతులుగా నిలుస్తారనే నమ్మకం నాకు గలదు. ”

(ముజుముఅ ఇష్తిఆరాతు 3, పుట 46-49)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి ఉపదేశములను, హెచ్చరికలను దృష్టియందుంచుకొని మనము మన జీవితాలను కొనసాగించు భాగ్యము అల్లాహ్ తాలా కల్పించుగాకా!. మనము చేసిన బైఅత్ ప్రతిజ్ఞలతను పూర్తి చేయు వారలను చేయు గాకా!. మన జీవితాలు కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందు విధముగా కొనసాగును గాకా!. మనము హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆకాంక్ష మేరకు మన జీవితంను గడుపుచూ ఇతరులకు మార్గదర్శకులుగా మారుదుము గాకా!. అల్లాహ్ తాలా మన లోపాలను కప్పిపుచ్చుతూ తమ అనుగ్రహములను కురిపింపుచును గాకా!. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌ను గూర్చి అల్లాహ్ తాలా చేసిన విజయ వాగ్దానాలను మనకు చూపించు గాకా!. నూతన సంవత్సరము ఎన్నో శుభములను తన వెంట తెచ్చును గాకా!. జమాఅత్‌కు వ్యతిరేకముగా తలపెట్టుచున్న శత్రువుల కుట్రలను భగ్నం చేయును గాకా!. (ఆమీన్).

ఈ సంవత్సరము ఖాదియాన్ వార్షిక జల్సాలో పాకిస్తాన్ నుండి ఎవరు పాల్గొనలేక పోయారు. ఇది చాలా బాధా కరమైన విషయం. అల్లాహ్ తాలా వారి నిరీక్షణను త్వరగా దూరం చేయు గాకా!.

వివిధ ద్వీపాలలో జీవనం కొనసాగిస్తున్న అహ్మదీయులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారిలో కొందరు తప్పుడు కేసుల వలన చాలా కాలం నుండి జైలులోనే ఖైదీలుగా జీవనం గడుపుచున్నారు. అల్లాహ్ తాలా త్వరగా వారిని విడుదల చేయును గాకా!. శత్రువులు దౌర్జన్యం చేస్తూ, దుర్మార్గానికి పాల్పడుచున్నప్పుడు మనము కూడ మన నడవడికను అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా నడుచుకుంటూ గతంలో కన్న అధికముగా దుఆలు చేయవలసిన అవశ్యకత మనపై గలదు. అల్లాహ్ తాలా ఇందుకు మనకు అవకాశమును కల్పించు గాకా!. (ఆమీన్)

MUJEEB AHMAD



EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday 02, FEB 2017 Issue No. 5

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-



Guests from Indonesia in Amritsar Airport, Jalsa Salana Qadian 2016





Malindo Airline with 180 guests from Indonesia landing in Amritsar Airport, Jalsa Salana Qadian 2016

అల్లాహ్ తాలా ఇండోనేషియా జమాఅత్ సభ్యులకు చార్టర్డ్ విమానం ద్వారా జల్సా సాలాన ఖాదియాన్‌లో పాల్గొనే అవకాశంను కల్పించుతూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానమును ఎంతో వైభవముగా పూర్తి చేసినాడు. ఇదొక చారిత్రాత్మక ఘట్టము. .

పుంజుకున్నది. జమాఅత్ సెంటర్‌లు నెలకొన్నవి, మస్జిద్‌లు నిర్మించ బడినవి. హోమియోపతి డిస్పెన్సరీలు కూడ ఏర్పాటు చేయడం జరిగినది. ఒక మండల పరిషత్ పాఠశాలను కూడ ప్రారంభించడం జరుగినది. అంతేగాకా జల్సా సాలానాను కూడ ప్రారంభించడం జరిగినది. నేపాల్ భాషలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదించ బడినది. జమాఅత్ లెట్రీచర్స్ కూడ ముద్రించడం జరుగుచున్నది. ఈ సంవత్సరము అల్లాహ్ తాలా కృప వలన 56 మంది అహ్మదీయులు ఖాదియాన్ జల్సాలో పాల్గొన్నారు.

(2) గౌ॥ స్యూతి అజీజ్ గారు ఇండోనేషియాకు చెందిన వారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెళ్ళడించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఉల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, డిసంబర్ 25, 2015 నాటి తమ జుమా ప్రసంగంలో ఈ విధముగా తెల్పిరి: " ఏదో ఒక రోజు చార్టర్డ్ విమానంలు ఖాదియాన్ జల్సా కోసం నడుపబడుతాయి అని తెలుపడంలో ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ". అల్లాహ్ తాలా ఇండోనేషియా జమాఅత్‌కు చార్టర్డ్ విమానం ద్వారా జల్సా సాలాన ఖాదియాన్‌లో పాల్గొనే అవకాశం కల్పించాడు. అంతేగాకా ఆ భవథీయుడు, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఉల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా గారి జుమా ప్రసంగాల ఆధారముగా దీనిని గూర్చి గల భవిష్యవాణి పూర్తి అయిన విశ్వాసభరితమైన కథనమును కూడ ఎంతో భక్తి పరవశంతో వినిపించెను.

**రెండవ రోజు మొదటి సమావేశం:** (మంగళ వారం)

ఈ సమావేశానికి అధ్యక్షత గౌ॥ సయ్యద్ తన్వీర్ అహ్మద్, సదర్ అంజుమన్ అహ్మదియ్యా వఖ్ఫే జదీద్ ఖాదియాన్ గారు వహించిరి. పవిత్ర ఖుర్ఆన్ పఠనముతో సమావేశము ప్రారంభించగా, గౌ॥ ముహమ్మద్ నూరొద్దిన్ గారు జామియా అహ్మదియ్యా ఉపాధ్యాయులు పవిత్ర ఖుర్ఆన్‌లోని నూర్ అధ్యాయపు 52వ సూక్తి నుండి 56వ సూక్తి వరకు పఠించి, వాటి అనువాదమును కూడ చదివి వినిపించిరి. తదుపరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పద్యము

హర్ తరఫ్ ఫిక్ర్‌కో దౌడాకే తకాయా హంనే,
కోయి దీన్, దీనే ముహమ్మద్ సా నా పాయా హంనే,

ను మదుర స్వరంతో గౌ॥ ఫాతిహొద్దిన్ ముభల్లిఘ్ సిల్‌సిలా దిల్లి గారు చదువి వినిపించిరి.

ఈ సమావేశపు మొదటి ఉపన్యాసము గౌ॥ ముహమ్మద్ కరీమొద్దిన్ షాహిద్, ప్రిన్సిపల్ జామియా అహ్మదియ్యా ఖాదియాన్ గారు "ముస్లింల ఐఖ్యత, ప్రపంచ శాంతి ప్రవక్తృత్వ మార్గమున నడుచుకొను ఖిలాఫత్‌తో అనుబంధమును ఏర్పర్చుకొనడం వలనే సాధ్యం" అనే శీర్షికపై ఉపన్యసించిరి. వారు తమ ఉపన్యాములో మొదట " **వ అతసిమూ బిహాబిలిల్లాహి జమీఅం వలా తఫర్రకూ** " అనే సూక్తిని ఆధారం చేసుకొని ఇట్లు తెల్పిరి: ముసల్మానులలో ఐఖ్యతకు, కలసి కట్టుకు ఖిలాఫతే అహ్మదియ్యాయే మూల ఆధారం. ప్రథమ యుగంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తదనంతరం ఖిలాఫత్ వ్యవస్త ద్వారనే ముస్లింలు సమిష్టిగా, ఐఖ్యమత్యంతో ఉండిరి. 30 సంవత్సరాల తరువాత ఖిలాఫత్ పట్ల అవిధేయత చూపడం వలన వారిలో విభేదములు, విమర్శలు తలెత్తడం ప్రారంభించాయి. మరల అల్లాహ్ తాలా తన వాగ్ధానం ప్రకారం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ప్రవక్తృత్వ మార్గమున నడుచుకొను ఖిలాఫత్ వ్యవస్థను పునరుద్ధరించెను. మరల వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచన" అల్ వసియ్యత్ " నుండి ఖిలాఫత్ వ్యవస్థ శాశ్వతముగా నుండునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన భవిష్యవాణులతో కూడిన కొన్ని ఉపదేశములను చదువి వినిపించిరి. అంతేగాకా ముస్లింలు నేడు ఎదుర్కొంటున్న దుస్థితికి కారణం వారు ఖిలాఫత్ వ్యవస్థ నుండి దూరం ఉండడమేనని కూడ వారు తమ ఉపన్యాసంలో పేర్కొనిరి.

ఈ సమావేశములో రెండవ ఉపన్యాసము గౌ॥ మౌలానా ముహమ్మద్ కౌసర్, నాజిర్ దావత్ ఇలల్లాహ్ మర్కజియా గారు " దావతే ఇలల్లాహ్ మరియు అహ్మదియ్యా జమాఅత్ బాధ్యతలు" అనే శీర్షికపై ఉపన్యసించిరి: వారు తమ ఉపన్యాసమును పవిత్ర ఖుర్ఆన్ యొక్క సూక్తి " **యా అయ్యూ అర్రసూలూ బల్లిఘ్ మా ఉంజిలా ఇలైకా మిన్ రబ్బిక**" మరియు **ఉదుహూ ఇలా సబీలి రబ్బిక బిల్ హిక్మతి వల్ మౌవూజతిల్ హసనతి వజాదిల్ హుం బిల్లతి హియ అహసనూ**" ని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉపన్యసించిరి: అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు బల్లిఘ్ అనే ఆదేశమును ఇచ్చెను. ఆ ఆదేశమును వారు (స) ,వారి అనుచరులు సంపూర్ణముగా ఆచరించి చూపిరి. అంతేగాకా అరబ్ దేశమంతయు ఇస్లాంను వ్యాపింపజేసిరి. హజ్జతుల్ విదా సమయంలో హుజూర్ (స) తమ అనుచరులను ఇలా ప్రశ్నించిరి. నేను ప్రచార హక్కును చెల్లించానా?. అందుకు హుజూర్ (స) గారి అనుచరులందరు ముక్త కఠంతో ఓ ప్రవక్తా!. మీరు ప్రచార హక్కును సంపూర్ణముగా నెరవేర్చినారని సమాధానం ఇచ్చిరి. హుజూర్ (స) తరువాత వారి ఖలీఫాలు, వారి అనుచరులు కూడ ఈ కార్యమును ఎంతో చాకచక్యముగా నెరవేర్చుతూ ప్రపంచమంతయు ఇస్లాంను వ్యాపింపజేసిరి. ఇస్లాంకు కష్టకాలం వచ్చిన సమయంలో ముస్లింలు దావతే ఇలల్లాహ్ కార్యక్రమము వైపు ప్రత్యేక శ్రద్ధ చూపలేదు. ఫలితముగా ఇస్లాం ముస్లిమేతరుల దృష్టిలో ఆరోపణలకు మూలముగా నిలిచినది. లక్షల ముస్లింలు క్రైస్తవ ధర్మమును స్వీకరించిరి. అలాంటి సున్నితమైన సమయంలో అల్లాహ్ తాలా కృప తలుపు తట్టినది. ఫలితముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింప జేసెను. వారు (అ) మార్చి 23, 1889న జమాఅత్ అహ్మదియ్యాను స్థాపించి, ఇస్లాం ప్రచార కార్యక్రమమునకు శ్రీకారం చుట్టిరి. నేడు వారి(అ) జమాఅత్ అనగా అహ్మదియ్యా జమాఅత్ యొక్క ఆధ్యాత్మిక నాయకుడు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారి ఆధ్వర్యంలో ప్రపంచ మంతట ఎంతో గొప్పగా, వైభవముగా ఇస్లాం ప్రచార కార్యక్రమమును చేపట్టుచున్నది. ప్రపంచములో గల జాతులన్ని, దేశాలన్ని వారి(అ) చెలిమ నుండే ఆధ్యాత్మిక దాహంను తీర్చుకొనుచు, తమ ఆధ్యాత్మిక జీవనపు మనుగడ కోసం ప్రయత్నములు ముమ్మరం చేస్తున్నాయి. ( అల్ హంద్‌లిల్లాహ్)

సమావేశపు మూడవ మరియు చివరి ఉపన్యాసము గౌ॥ సిరాజ్ అహ్మద్ ఎడిషనల్ నాజిర్ ఆలా జునూబి హింద్ ఖాదియాన్ గారు " ఖిలాఫత్ వ్యవస్థ మరియు దాని శుభములు" అనే శీర్షికపై ఉపన్యసించిరి. వారు తమ ఉపన్యాసంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఉల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపదేశాలను అనుసరించి ఖిలాఫత్ పట్ల చూపించే విధేయత యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించిరి. కేవలం ఆలకించండి, ఆచరించండి. అల్లాహ్ తాలా, అతని ప్రవక్త, మరియు దేశాధికారుల ఆజ్ఞలను శిరసా వహించడమే మన ప్రాథమిక కర్తవ్యం. విధేయత లేని సమాజం ఏనాడు అభివృద్ధి చెందలేదు. విధేయత అనగా ఖలీఫతుల్ మసీహ్ తమ వాక్కు ద్వారా ఏదేని ఆదేశం జారి చేసినచో, తమ ఆలోచనలన్నింటి, ప్రణాళికలన్నింటిని , స్కీంలన్నింటిని వదిలి వేసి కేవలం వర్తమాన ఖలీఫా గారి ఆదేశముపై లబ్బేయిక్ అంటూ ముందుకు సాగడమే విధేయత. తాము ఎంచుకున్న మార్గలన్నింటిని వీడి, కేవలం వర్తమాన ఖలీఫా గారు సూచించిన మార్గమును అనుసరించవలెను. వర్తమాన ఖలీఫా గారి ఉపదేశాలపై, ఆదేశాలపై నడుచుకున్నచో ఆధ్యాత్మికతలో వృద్ధి కల్గును. ఆరాధనలో ఉత్సాహం పెరుగును. మానవ సేవ దృక్పథం పెరిగిపోవును. ఎన్నో ఉన్నత స్థాయిలకు చేరగలడు. దేవుని ప్రీతి, అతని అనుగ్రహం రెండు లభించును.

వీరి ఉపన్యాసం తరువాత అధ్యక్షుల వారు సమావేశం ముగిసినదని ప్రకటించిరి.

☆☆☆

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz